483) దేసాళం/కాంభోజి

ప॥ ఇంతట బో కానవచ్చు నెక్కువ తక్కువలెల్ల । దొంతి ఇంద్రియాలకెల్ల దొలగి వుంటేను ॥

చ॥ మాటలాడవచ్చుగాని మనసులు పట్టరాదు । చాటునకెక్కినయట్టిసతుల గంటే ॥
కోటి చదువగవచ్చు కోపము నిలుపరాదు । జూటరై వొకడు దన్ను సోకనాడితేను ॥

చ॥ అందరి దూషించవచ్చు నాసలు మానగరాదు । కందువైనమించులబంగారు గంటే ।
అందాల మొక్కగవచ్చు హరిభక్తిసేయరాదు । పొందులసంసారపుభోగము గంటేను ॥

చ॥ మొదల బుట్టగవచ్చు మోక్షము బొందగరాదు । పొదిగి పుణ్యరాసులభోగము గంటే ।
యెదుట శ్రీవేంకటేశ ఇదివో నీశరణంటే । కదిసితి నిట్టే పో నీకరుణ గంటేను ॥